న్యూస్‌రీల్

నర్సరీ సందర్శన



నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

కోటపల్లి: పంచాయతీల్లో చేపట్టే నర్సరీల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్‌డీవో శేషాద్రి సూచించారు. ఎసన్‌వాయి, ఎడగట్ట పంచాయతీల్లోని నర్సరీలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పంచాయతీల్లో చేపట్టే నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్, మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, కార్యదర్శి సంతోశ్ పాల్గొన్నారు.

పర్మిషన్ రద్దు చేయాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న లక్ష్మీనగర్ కాలనీవాసులు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో జియో టవర్‌కు ఇచ్చిన ఎన్‌వోసీని వెంటనే రద్దు చేయాలని లక్ష్మీనగర్ ప్రజలు, మున్సిపల్ కమిషనర్ బాలరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం అధ్యక్షుడు గజ్జెలి వెంకటయ్య, ప్రజలు చిన్న రామస్వామి, లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, పోశన్న, శ్రీనివాస్, పాల్గొన్నారు.

కాసిపేటలో వేమన జయంతి

కాసిపేట: మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం ప్రజాకవి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బాపు, నాయకులు పాల్గొన్నారు. జయంతిని పురస్కరించుకొని ఆటవెలది పద్యాలతో రాష్ట్ర, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన మండలానికి చెందిన వర్ధమాన కవి గొల్లపల్లి బ్రహ్మయ్యను సన్మానించారు.

అనాథ పిల్లల పుట్టినరోజు వేడుకలు



మంచిర్యాలఅర్బన్: స్థానిక కార్మెల్‌సేవా సంస్థలోని జ్యోతి వికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం అనాథ పిల్లల ఆదరణ, పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. మంచిర్యాల పరిసర ప్రాంతాల్లో ఆయా పాఠశాలలో చదువుతున్న అనాథ పిల్లలకు సెల్ఫ్‌హెల్ప్ గ్రూపు సభ్యులైన మహిళలు విరాళంగా రూ.85వేలు స్కాలర్‌షిప్ రూపంలో అందజేశారు. కార్యక్రమంలో కార్మెల్ సేవాసంస్థ ప్రొవిన్షియల్ మదర్ జియో, ఫాదర్ పాలికొట్టి జోసఫ్, జ్యోతి వికాస డైరెక్టర్ అర్పిత, సుజాత, సుమ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాట	రూ.15
పచ్చిమిర్చి	40
చిక్కుడు కాయ	60
బీరకాయ	100
వంకాయ	60
కాకరకాయ	50
బెండకాయ	40
అలసంద	40
దొండకాయ	70
ములక్కాయ	120
సోరకాయ	30
క్యాబేజీ	30
క్యారెట్	60
తోటకూర	30
పాలకూర	40

- మంచిర్యాలఅగ్రికల్చర్



కంటి వెలుగు ప్రారంభం



నెన్నెల: శిబిరాన్ని పరిశీలిస్తున్న బెల్లంపల్లి ఆర్డీవో



కన్నెపల్లిలో శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీసీఈవో



జన్నారం: వైద్యులతో మాట్లాడుతున్న ఆర్డీవో, ఎంపీపీ



బెల్లంపల్లిరూరల్: పరిశీలిస్తున్న అధికారులు



జైపూర్ ఆసుపత్రిలో...



భీమారంలో కంటిపరీక్ష చేస్తున్న డాక్టర్ కమలాకర్



వేమనపల్లి: ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

సాక్షి నెట్‌వర్క్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వైద్యులు మొత్తం ఐదు టేబుళ్ల ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమైన వారికి మందులు, అద్దాలు పంపిణీ చేశారు. కంటి చూపు లేకుండా ఇతర కంటి దోషాలతో బాధపడుతున్న ప్రజలకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, రెండో విడతగా ప్రారంభించిన కార్యక్రమం 100రోజుల పాటు కొనసాగనున్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని 'కంటివెలుగు' తెలంగాణ రాష్ట్రంలో అమలవుతుందని, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పలువురు కొనియాడారు. శిబిరాలకు వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లక్సెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండల కేంద్రాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో లక్సెట్టిపేటలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, కాసిపేటలో రాష్ట్ర నోడల్ అధికారి జే.వీ.శ్రీనివాసరావు, డీపీవో ఎన్‌హెచ్ఎం ప్రశాంతి, శివకుమార్, డాక్టర్ రవికిరణ్, డెప్యూటీ డీఎంహెచ్‌వో విజయపూర్ణిమ, దండేపల్లిలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, రైతుసమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, జెడ్పీటీసీ నాగరాణి, ప్రత్యేకాధికారి ప్రకాశ్, హాజీపూర్‌లో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత, తహసీల్దార్ రాజలింగు, నెన్నెలలో బెల్లంపల్లి ఆర్డీవో శ్యామలాదేవి, ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ శ్యామల, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్, తహసీల్దార్ భూమేశ్వర్, కన్నెపల్లిలో జెడ్పీసీఈవో నరేందర్, జెడ్పీటీసీ కొటారపు సత్యనారాయణ, బెల్లంపల్లి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నిరంజన్‌గుప్తా, చెన్నూర్‌లో మున్సిపాల్ చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా, జిల్లా ఉపవైద్యాధికారి నీరజ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌దేశ్‌పాండే, బెల్లంపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, జిల్లా ప్రత్యేకాధికారి, డీఈవో వెంకటేశ్వర్లు, డెప్యూటీ డీఎంహెచ్‌వో విజయపూర్ణిమ, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కోటపల్లిలో జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, డీఆర్‌డీవో శేషాద్రి, నోడల్ ఆధికారి అరుణశ్రీ, జన్నారంలో మంచిర్యాల ఆర్డీవో వేణు, ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, భీమారంలో జెడ్పీటీసీ బుక్యా తిరుమల, సర్పంచ్ గద్దె రాంరెడ్డి, డిప్యూటీ సీఈవో లక్ష్మీనారాయణ, తహసీల్దార్ వాసంతి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై గట్ల సుదాకర్, వేమనపల్లి ఎంపీపీ కోలి స్వర్ణలత, జెడ్పీటీసీ ఆర్.స్వర్ణలత, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



దండేపల్లి: తాళ్లపేట కంటివెలుగు శిబిరంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు



బెల్లంపల్లి: కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్



కోటపల్లి: పరీక్షలు చేయించుకుంటున్న జెడ్పీచైర్‌పర్సన్



కాసిపేట: గట్రావ్‌పల్లిలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పవర్‌కట్ ప్రాంతాలు



మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లా కేంద్రంలోని టౌన్ 2 పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ స్వామి, ఏఈలు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందన్నారు. మార్కెట్ ఏరియా, జన్మభూమి నగర్, హైటెక్ సిటీ, గౌతమి నగర్, లక్ష్మీనగర్, మారుతీ నగర్, విలాస్ నగర్, ఇస్లాంపుర, సుభాష్ రోడ్, మీ సేవ, అండాళమ్మ కాలనీ, తదితర కాలనీల్లో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

దండేపల్లి: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని తానిమడుగు, ముత్యంపేట విద్యుత్ ఫీడర్లకు శుక్రవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాయనర్సు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీ లైన్ మరమ్మతులు చేపడుతున్నందున సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలన్నారు.

గడప గడపకూ 'కాంగ్రెస్'



ఊరు మందమర్రిలో వృద్ధురాలితో ముచ్చటిస్తున్న జిల్లా అధ్యక్షురాలు సురేఖ

మందమర్రిరూరల్: చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కోరారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రిలో గురువారం 'గడపగడపకూ కాంగ్రెస్' కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అభ్యర్థించారు. ఆమె వెంట పీసీసీ మెంబర్స్ నూకల రమేష్, ఎండీ ముజాయిద్, నాయకులు సత్యనారాయణ, ఉపేందర్, హఫీజ్ ఉర్ రహమాన్, లక్ష్మణ్, జీవన్‌కుమార్, నర్సోజీ, శ్రీనివాస్, రజిత ఉన్నారు.

శ్రీరాంపూర్ ఓసీపీ తనిఖీ



గనిని తనిఖీ చేసిన ఆడిట్ టీం సభ్యులు

శ్రీరాంపూర్: ఓసీపీల్లో వినియోగించే భారీ యంత్రాల నిర్వహణ సరిగ్గా ఉంటేనే వాటి జీవితకాలం ఎలాంటి బ్రేక్‌డౌన్లు లేకుండా పనిచేస్తాయని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి తెలిపారు. కార్పొరేట్ మిషన్ మెయింటనెన్సు ఆడిట్ టీం గురువారం శ్రీరాంపూర్ ఓసీపీని తనిఖీ చేసింది. ముందుగా పీవో ఆఫీసులో అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి హాజరై ఆడిట్ టీంతో చర్చించారు. యంత్రాల పనితీరు మరింత మెరుగుపర్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం టీం సభ్యులు ఓసీపీ క్వారీలో, సీహెచ్‌పీలో క్రషర్లు, మాస్టర్ కంట్రోల్ రూం, జీఎల్ బంకర్లను తనిఖీ చేశారు. యంత్రాల ఎప్పుడెప్పుడు నిర్వహణ చేస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్వహణ తీరుపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్ డీజీఎం సోమయాజులు, ఎస్ఈ గాబ్రియల్‌రాజు, ఈఈ రాజులతో కూడిన టీం తనిఖీ చేసింది. కార్యక్రమంలో ఓసీపీ పీవో పురుషోత్తంరెడ్డి, మేనేజర్ సుధీర్ జక్కులవార్, ఇంజనీర్ చంద్రశేఖర్, రక్షణాధికారి వీరయ్య, సీహెచ్‌పీ ఇన్‌చార్జి సారంగపాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు రాష్ట్రస్థాయి అవార్డులు

జన్నారం: ఈ డక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డక్ ఇగ్నైట్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని స్లేట్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి బహుమతులు గెలుచుకున్నారు. పాఠశాలకు చెందిన ప్రణవి మొదటి బహుమతి సాధించగా, సాహిత్య రెండో బహుమతి సాధించారు. ఐ టీచ్ ఆక్టీవిటీలో ఏనుగు శాన్వీ, ఉజెయిర్, రతీశ్ కన్సోలేషన్ బహుమతులు అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు డ్యాన్స్ మాస్టర్లు నర్మద, పవన్‌ను ఆయన అభినందించారు.

గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి



అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలిస్తున్న జీఎం

శ్రీరాంపూర్: ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి తెలిపారు. వేడుకలు జరిగే ప్రగతి మైదానంను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సివిల్, వర్క్‌షాప్ అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమాలకు పలు పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరై పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారికి కావాల్సిన ఏర్పాట్లు, సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. వేదిక, షామియాలు సరిగ్గా ఉండాలన్నారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే వారికి తాగునీటి సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏరియా ఎస్ఓటూజీఎం త్యాగరాజు, డీజీఎం(సివిల్) శివరావు, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, డీజీఎం(వర్క్‌షాప్) చంద్రశేఖర్‌రెడ్డి, ఓసీపీ పీవో పురుషోత్తంరెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి మురళీమోహన్, సీనియర్ పీవో కాంతారావు, అధికారులు దేవేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్ పాల్గొన్నారు.

24న జాతీయ బాలికల దినోత్సవం

మంచిర్యాలటౌన్: వనితా వాక్కు సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన నిర్వహించే జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గురువారం సెవెన్‌హిల్స్ పాఠశాలలో విద్యార్థినులకు బాలికల విద్య, రక్షణ, ఎంపవర్మెంట్ టాపిక్స్ మీద వ్యాసరచన, ఉపన్యాస, యోగ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గోనె భాగ్యలక్ష్మి, శారదా అజ్మీరా, న్యాయ నిర్ణేతలుగా జ్యోత్స్న చంద్రదత్, కుర్మ సునిత, శైలజ, కమల, తేజస్విని, తిరుమల, స్వామి, వనజ, కవిత, వనితా వాక్కు సభ్యులు పాల్గొన్నారు.

రూ.2లక్షల విరాళం



విరాళం అందిస్తున్న మహేందర్ దంపతులు

దండేపల్లి: రెండో అన్నవరంగా ప్రసిద్ధి గాంచిన దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణస్వామి ఆలయ సమీపంలో నిర్మించే కల్యాణ మండపానికి కరీంనగర్‌కు చెందిన పొలాడి మహేందర్‌రావు-హరిత దంపతులు రూ.2లక్షల విరాళాన్ని ఆలయ ఈవో శ్రీనివాస్‌కు గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు, రెనోవేషన్ కమిటీ సభ్యులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, లడ్డు ప్రసాదం అందించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నెన్నెల(భీమిని): కన్నెపల్లి మండలంలోని గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి జన్కాపూర్ సబ్‌స్టేషన్‌లో పీటీఆర్‌లో ఆయిల్ లీకేజ్ కావడంతో నాలుగు గంటలకు పైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో రెవెన్యూ, ఎంపీడీవో, ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు నిలిచిపోయాయి. నాట్లు వేసుకున్న రైతులు నీటి తడుల కోసం వేచి చూస్తూ ఇబ్బందులు పడ్డారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

- మందమర్రి ఏరియా జీఎం శ్రీనివాస్



గని ఆవరణలో మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

బెల్లంపల్లి: రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. మందమర్రి ఏరియాలోని శాంతిఖని గనిని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భూగర్భ గనిలో బోల్టర్‌మైనర్ యంత్రం పని ప్రదేశాలను పరిశీలించారు. బోల్టర్ మైనర్ యంత్రం భవిష్యత్ కార్యచరణపై గని అధికారులతో సమీక్షించారు. జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ లక్ష్యానికి అనుగుణంగా ఉత్పత్తిని సాధించాలని సూచించారు. గని భవిష్యత్ కోసం ప్రణాళికతో పనులు సాగించాలన్నారు. ప్రతీ కార్మికుడు రక్షణతో పని చేయాలని, విధుల్లో అలసత్వంగా ఉండి ప్రమాదాల బారిన పడొద్దని సూచించారు. ఉత్పత్తిని పెంచేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాంతిఖని గని ప్రాజెక్ట్ అధికారి విజయప్రసాద్, యాక్టింగ్ మేనేజర్ పి.రాజు, పిట్ ఇంజనీర్ రాంబాబు, బీఎం ఇన్‌చార్జి ముస్తాఫాతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

3వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చెన్నూర్: మహబూబాబాద్‌లో ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28, 29తేదీల్లో జరిగే 3వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను గురువారం స్థానిక కొత్త బస్టాండ్ ప్రాంతంలో పీవోడబ్ల్యూ మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి మనిషా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు నిహారిక, రాజేశ్వరి, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపినాథ్, కాంతయ్య, రమేశ్ పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థికసాయం చేస్తున్న మాజీ మంత్రి వినోద్

నెన్నెల: మండలంలోని నిరుపేద కుటుంబాలకు గురువారం మాజీ మంత్రి గడ్డం వినోద్ ఆర్థిక సాయం అందించారు. ఇటీవల అనారోగ్యంతో నార్వాయిపేట గ్రామ వాసి హర్షం మారయ్య కుటుంబానికి నెన్నెలలో ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు పుప్పాల రఘు కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. నెన్నెలలో ఈ నెల 26న జరగనున్న నిరుపేద యువతి గుజ్జుల రజిత పెళ్లికి నగదు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాగం రమేష్, యూత్. అధ్యక్షుడు లావుడియ రమేష్, కాంగ్రెస్ నాయకులు గట్టు బానేష్, మొహిద్‌ఖాన్, తిరుపతి, గోవింద్‌సింగ్, సుంకరి శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, చంద్రమొగిళి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రికార్డులు తనిఖీ

వేమనపల్లి: ప్రతి గ్రామపంచాయతీలో శానిటేషన్ సిబ్బంది 7గంటలకు విధుల్లో చేరాలని ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో బాపురావు సూచించారు. 'మొబైల్ యాప్'లో భాగంగా కళ్లంపల్లి గ్రామపంచాయతీలో చేపడుతున్న పారిశుధ్య పనులను గురువారం పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించి వేరు చేయాలన్నారు. మొక్కలు వందశాతం బతికేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి ఉదయ్‌కుమార్, కార్యదర్శి సుదర్శన్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వేమనపల్లి: మండలంలోని సూరారంలో గురువారం నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను నేతకాని సంఘం మండలాధ్యక్షుడు ఎన్నం కిరణ్, సుంపుటం సర్పంచ్ బాపు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ నెల 22న లక్ష్మీనర్సింహగార్డెన్ రామగుండంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి కులస్తులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

దరకాస్తుల ఆహ్వానం

మందమర్రిరూరల్: మందమర్రి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6–10వ తరగతి వరకు హవర్లీ బేస్డ్ ప్రాతిపదికన బోధించడానికి ఆసక్తి గల హిందీ సబ్జెక్ట్ బోధకుల నుంచి దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అర్హులైన వారు వివరాల కోసం ఈ నెల 25లోపు స్కూల్ ప్రిన్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయ ప్రాంగణంలోని వాసవి కన్యాక పరమేశ్వరీ ఆలయంలో వాసవిక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు ముక్త శ్రీనివాస్ 2023వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

సీసీ రోడ్డుకు భూమిపూజ

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధి 11వార్డులో కొత్తగా నిర్మించే సీసీ రోడ్డుకు మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత గురువారం భూమిపూజ చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.లక్ష అంచనాతో సీసీ రోడ్డును నిర్మించనున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు.

వంతెన పనుల పరిశీలన

చెన్నూర్‌రూరల్: ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆదేశాల మేరకు మండలంలోని సుద్దాల గ్రామ సమీపంలోని వాగుపై జరుగుతున్న వంతెన నిర్మాణ పనులను గురువారం ఎంపీపీ మంత్రి బాపు పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయాలని సూచించారు.